

# ప్రజాజ్యోతి

ఖమ్మం

గురువారం 29-2-2024 పేజీలు : 6


## ఘనంగా అమరజీవి డాక్టర్ బోడేపూడి శ్రీకాంత్ జయంతి

- డాక్టర్ బోడేపూడి శ్రీకాంత్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం
- ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- భారీగా హాజరైన నగర ప్రముఖ డాక్టర్లు, నగర ప్రముఖులు, యువకులు

5





- ఆరు గ్యారెంటీల్లో నాలుగుపథకాలు అమలు చేశాం
- త్వరలోనే హర్హులైన ప్రతి కుటుంబానికి తెల్లరేషన్ కార్డు అందిస్తాం.
- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

## ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతీ హామీ నెరవేరుస్తాం

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి :**
తిరుమలాయపాలెం మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల సుమారు రూ.5 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించబోతున్న స్కూల్ బిల్డింగుకు మంత్రి పొంగులేటి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యలో ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని, అందులో భాగంగానే ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేశామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మొన్నటి దాకా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్లు అప్పు చేసిందని విమర్శించారు. ప్రజాధనంతో ప్రాజెక్టులు కట్టి వేలకోట్లు అవినీతికి పాల్పడిందని మండిపడ్డారు.

మిగతా 2లో...

## అక్రమ వెంచర్‌పై కఠినచర్యలు

**- డిటిసిపిఓ ప్రసాద్**

**- కబ్జాకి గురైన ప్రభుత్వ భూమి పరిశీలన - హద్దులు ఏర్పాటు చేసిన అధికారులు**





**ముదిగొండ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి)**
మండల కేంద్రమైన ముదిగొండ తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ముదిగొండ రెవెన్యూ సర్వేనెంబర్ 49,50 మధ్య ఉన్న కబ్జాకి గురైన ప్రభుత్వ భూమిని డిటిసిపిఓ ప్రసాద్ బుధవారం సందర్శించారు.ఈసందర్భంగా అక్రమార్కులు కబ్జా చేసి కుంటలెక్క భూమిని రిజిస్టర్ చేసి విక్రయించిన భూమిని ఆయన నిశితంగా పరిశీలించారు.ముదిగొండలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి భూమాఫియా,అక్రమార్కులు అనుమతి లేకుండా వెంచర్ వేసి,కుంటలు లెక్క వ్యవసాయ భూమిని రిజిస్టర్ చేసి విక్రయించుకొని దందా కొనసాగించిన విషయాన్ని ప్రజాజ్యోతి దినపత్రికలో పలుమార్లు వార్త కథనాన్ని ప్రచురించిన విషయం విధితమే.ఈవార్త కథనానికి స్పందించిన రెవెన్యూ,పంచాయతీ అధికారులు కబ్జాకి గురైన ప్రభుత్వ భూమిని సర్వే చేయించి హద్దులు,బోర్డు ఈనెల 23న ఏర్పాటు చేసిన విషయం కూడా విధితమే.దీంతో రెచ్చిపోయిన అక్రమార్కులు రాత్రికి,రాత్రే హద్దులు,బోర్డును తొలగించారు. ప్రభుత్వ భూమిలో అక్రమార్కులు హద్దులు,బోర్డును తొలగించిన విషయంపై ఈనెలన 24 ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రభుత్వ భూమిలో హద్దులు బోర్డు మాయం అనే వార్త కథనంను ప్రచురించడమైనది.ఈవార్తకు స్పందించిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాల మేరకు డిటిసిపిఓ ప్రసాద్ కబ్జా భూమిని సందర్శించి,పరిశీలించి సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా లేఅవుట్లు వేసి ప్రభుత్వ భూమిని ఆక్రమించి,విక్రయించుకున్న అక్రమదారులపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ భూమిని అక్రమించుకొని రోడ్లు వేసి కుంటలు ప్లాట్లుగా విక్రయించిన విషయంపై నివేదిక తయారుచేసి జిల్లా కలెక్టర్ కు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ భూములు అక్రమిస్తే జైలుగతేనన్నారు.ఆయన వెంట తాసిల్దార్ ఎర్రపాటి రామారావు,ఎంపిఓ పి సూర్యనారాయణ,ఆర్ఐ ఎస్కే వహీదాబేగం, మండల సర్వేయర్ ఉమామహేష్,పంచాయతీ కార్యదర్శి పి సంపత్ తదితరులు ఉన్నారు.

### సాధారణ ప్రసవాలను పెంచే దిశగా

## చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**




**ఖమ్మం ఫిబ్రవరి,28: ప్రజాజ్యోతి**
జిల్లాలో సాధారణ ప్రసవాలను పెంచే దిశగా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సాధారణ ప్రసవాల పెంపుపై వైద్యాధికారులు, ప్రయివేటు ఆసుపత్రుల గైనకాలజీ డాక్టర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో సాధారణ ప్రసవాల శాతం పెంచేలా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో 56 ప్రయివేటు ఆసుపత్రుల్లో 2023 సంవత్సరంలో 10,024 ప్రసవాలు జరగగా, ఇందులో 7,748 (77.29%) సి సెక్షన్ ఆపరేషన్‌తో జరగగా, 2315 (23.09%) మాత్రమే సాధారణ ప్రసవాలు జరిగాయి. ప్రయివేటు ఆసుపత్రుల్లో 80 శాతం వరకు సి సెక్షన్ ఆపరేషన్ల ద్వారా ప్రసవాలు జరుగుతున్నట్లు, ప్రత్యేక కార్యాచరణతో సాధారణ ప్రసవాలు పెంచే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ దిశగా ప్రయివేటు ఆసుపత్రులకు ఎదురవుతున్న సమస్యలపై దృష్టి పెట్టి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టి, సాధారణ ప్రసవాలు చేపట్టేలా...

మిగతా 2లో...

# ఆదాయ వనరులను పెంపొందించే చర్యలు చేపట్టండి

## - నగర మేయర్ పునుకొల్లు నీరజ



**ఖమ్మం ఫిబ్రవరి,28: ప్రజాజ్యోతి**
కార్పొరేషన్ ఆదాయ వనరులను పెంపొందించే దిశగా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టి కార్పొరేషన్‌లో ప్రత్యేక మార్పులు తీసుకురావాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, నగర మేయర్ ఆధ్యక్షతన బుధవారం జరిగిన బడ్జెట్ సమావేశంలో 2023 -24 సవరణ 220.54 కోట్లు, 2024-25 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ రూ.187.86 కోట్లతో రూపొందించిన అంచనాలు ఆమోదించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాబోయో ఆర్థిక సంవత్సరంలో ఇంకా నిధులను సమకూర్చుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. శానిటరీ వర్కర్లు మంచిగా పనిచేసి నగరాన్ని పరిశుభంగా ఉంచడం వల్ల ప్రజలకు మంచి వాతావరణం అందించినట్లయితే పాలక వర్గానికి మంచి పేరు వస్తుందని, వారి సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి కనీస వేతనం పెంచడం జరిగిందని, ప్రతి నెలా వేతనాలు ఇచ్చేందుకు కార్పోరేషన్ నిదులను నుండి మొదటగా వేతనాల చెల్లింపులు చేసేందుకు ప్రాధన్యత ఇవ్వడం జరిగిందన్నారు. బడ్జెట్ కేటాయింపులో 10 శాతం తప్పనిస రిగా గ్రీనరీ కొరకు వినియోగించాలని, గృహా, వాణిజ్య సముదాయాలన్నింటిని గుర్తించి పన్నుల వసూళ్ళను పకడ్బందీగా నిర్వహించి ఆదాయ వనరులను పెంపొందించు కోవాలని, భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, నగర ప్రజల అవసరాలకనుగుణంగా పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయడం జరగుతుందన్నారు. 2023-24కు సంబంధించి మున్సిపల్ సాధారణ నిధుల నుండి సవరించిన 78.68 కోట్లకు ఆమోదం తెలిపారు. 2024%--%25కు సంబంధించి మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.80.67 కోట్లు బడ్జెట్‌ను ఆమోదించడం జరిగింది. శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. గ్రీనరీకి కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించలన్నారు. మున్సిపల్ ఆదాయంకు సంబంధించి పూర్తి స్థాయిలో అద్దెలను వసూలు చేసి ఆదాయం పెంపొందించుకోవాలన్నారు. కార్పోరేట ర్లు నగరంలో త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నగరంలో పారిశుధ్య వ్యవస్థను మరింత మెరుగుపర్చి పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఫాతిమా జొహరా, కార్పోరేటర్లు పాల్గొన్నారు.

# బహుజనులకు రాజ్యాధికారం బి.ఎస్.పి. తోనే సాధ్యం

## బి. ఎస్. పి. జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు

**ఖమ్మం టౌన్ ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి.**
బహుజనులకు రాజ్యాధికారం బహుజన్ సమాజ్ పార్టీ (బి.ఎస్.పి.)తోనే సాధ్యమని బి. ఎస్. పి. జిల్లా అధ్యక్షులు ప్రారంభ బుర్ర ఉపేంద్ర సాహు అన్నారు. జిల్లా కేంద్రం లోని స్టేషన్ రోడ్ లో పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ... మనువాద ఆధిపత్యకుల పార్టీలు బహుజనులను జెండాలు మోయడానికి, జై కొట్టడానికి మాత్రమే వాడుకుంటున్నారని అన్నారు. 90% గా ఉన్న ఎస్. సి., ఎస్.టి., బి. సి. మైనార్టీ లను రాజ్యాధికారంలోకి తీసుకురావడమే ద్యేయంగా పనిచేస్తున్న పార్టీ ఈ దేశంలో ఒక్క బి.ఎస్.పి. పార్టీనే అన్నారు. రానున్న రోజుల్లో పార్లమెంట్, ఎం.ఎల్.సి. స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇప్పటికైనా బహుజనులను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ, రాజ్యాధికారాన్ని దూరం చేస్తున్న ఆధిపత్య కుల పార్టీలను, ఆయా పార్టీలలో పనిచేస్తున్న చెంచాలని నిలాదీయాలని అన్నారు.

**జిల్లా కార్యాలయం ప్రారంభం :** ఖమ్మం నగర కేంద్రంలోని, షాదీఖానా ప్రక్కన, (పాత మునిసిపల్ ఆఫీస్ ఎదురుగా)స్టేషన్ రోడ్ నందు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జీలు ఎం పుల్లయ్య, నారపోగు ఉదయ్, జిల్లా అద్వయిజర్ కర్రి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు, జిల్లా మహిళా కన్వీనర్ బానోత్ రజిని, జిల్లా కార్యదర్శులు అయితగాని శ్రీనివాస్ గౌడ్, బి ఉపేందర్, పల్లె పోగు విజయ్, బచ్చలకూరి బాలరాజు, ఎం. సుభాష్, నాయకులు దారెల్లి రమేష్, షేక్ అఫ్జల్, కొమ్ము పూలే, శంకర్, రాజీవ్, నవీన్, శ్రీనివాస్, నెమలి శ్రీకాంత్, చరణ్, సుదర్శన్, రాజీవ్, కిషోర్, జకరయ్య, మాధవరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలను...

## (మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ యంత్రాంగం తరపున వారికి సహకరించాలన్నారు. జిల్లాలో సాధారణ ప్రసవాలు పెంపొందించే దిశగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రైవేట్ ఆసుపత్రిలో సైతం సాధారణ ప్రసవాలు జరిగే విధంగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. అధికంగా సీజెరియన్ ఆపరేషన్ నిర్వహించడాన్ని సమర్ధించమని కలెక్టర్ స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పసి పిల్లల ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు ప్రసవించిన తర్వాత మొదటి గంట సమయంలో అందించే ముర్రె పాలు కీలక పాత్ర పోషిస్తాయని, అధికంగా సీజెరియన్ ఆపరేషన్ జరగడం వల్ల కేవలం 36 శాతం పిల్లలకు మాత్రమే ముర్రే పాలు అందుతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ ప్రసవం చేసే అవకాశం ఉన్నప్పటికీ చిన్న చిన్న కారణాలు చూపుతూ సిజేరియన్ ఆపరేషన్ల వైపు వెళుతున్నారని, వీటిపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. జిల్లాలో జరిగే ప్రతి సీజెరియన్ ఆపరేషన్ సంబంధించి సమగ్ర వివరాలు, నివేదిక సమర్పించాలని, ప్రతి నివేదికను ఆడిట్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గర్భం దాల్చింది మొదలు పరీక్షల కొరకు వైద్యుల పర్యవేక్షణలో వుంటారని, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య స్థితిని పరీక్షిస్తూ, సాధారణ ప్రసవం ప్రయోజనాలు, సి సెక్షన్ ఆపరేషన్ల వల్ల కలిగే అనర్థాలపై గర్భిణీకి, గర్భిణీ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో గర్భిణిల వివరాలు వైద్య శాఖ దగ్గర వుంటాయని, వాటి ప్రకారం చెకప్ ఏ రోజున చేయాల్సివుంది, చేయించుకున్నారా లేదా అనేది ప్రతి గర్భిణీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి డా?సుబ్బారావు, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎల్.కిరణ్, ఆర్.ఎం.ఓ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో...

## (మొదటిపేజీ తరువాయి)

ధరణి పేరుతో గత ప్రభుత్వం వేల ఎకరాల అసైన్డ్ భూమిని కబ్జా చేసిందని ఆరోపించారు. వేలల్లో డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇండ్లు లేని పేదలకు అందిస్తామన్న హామీ వందల ఇండ్లకే పరిమితమైందని అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో మాట ఇస్తే ఆ మాటకు కట్టుబడి ఉండి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. 6 గ్యారంటీల పథకాలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, రూ.10 లక్షలకు పెంచి అందిస్తూ, రూ.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ తోపాటు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేశామని, మరో రెండు గ్యారెంటీలు మహిళలకు రూ.2500 తోపాటు, ఇందిరమ్మ ఇండ్లు ప్రజలకు అందిస్తామని వివరించారు. దీంతోపాటు త్వరలో అర్హులైన ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు.తనకు ఎటువంటి పదవులు లేకపోయినా ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారని, పాలేరు ప్రజల ఆశీర్వాదంతోనే నేడు ఈ స్థాయికి వచ్చానని అన్నారు. రాజకీయంలోకి వచ్చిన 11 నెలల లోనే తాను ఎంపీగా ఎన్నికైన, పదవులు ఎప్పుడు శాశ్వతం కాదని, ప్రజాల శ్రేయస్సే తనకు ముఖ్యమని మంత్రి పొంగులేటి అన్నారు. అనంతరం తిరుమలాయపాలెం మండలానికి సంబందించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 30 మంది లబ్ధిదారులకు ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, ఎంపీపీ బోడ మంగీలాల్, తహసీల్దార్ రామకృష్ణ, నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, బెల్లం శ్రీనివాస్, మహిళా నాయకురాలు స్వర్ణకుమారి, తాటికొండ కిరణ్ జాల కిరణ్, బండారు సత్తిరెడ్డి, కె.అశోక్, అధికారులు పాల్గొన్నారు.

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో

# మారుతున్న గ్రామాల రూపు రేఖలు

**భారీ ఎత్తున సిసి రోడ్ల నిర్మాణ పనులు**

**శంకుస్థాపన చేసిన క్లస్టర్ ఇంఛార్జి చేబ్రోలు**

**పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు**



**బోనకల్, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి**
మండల పరిధిలో గల చిన్నబీరవల్లి గ్రామపంచాయతీకి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కచొరవ తో గ్రామానికి మంజూరైన సుమారు 30 లక్షల రూపాయల నిధులతో గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణ పనులను ప్రారంభించారు.క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరై శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామన్ని అన్ని విధాల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందని రాబోయే రోజుల్లో మధిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు భట్టి విక్రమార్క ఆర్థిక సహాయ సహకారాలు అందించనున్నట్లు పేర్కొన్నారు.ఈ గ్రామానికి ఇంకా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో త్వరలో ప్రగతి భవన్ వెళ్లి మంజూరు కోసం దరఖాస్తు చేయనున్నట్లు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఘట్టం బాలరాజు,కార్యదర్శి భూశి రాజు సహాయ కార్యదర్శి ఖమ్మం పాటీ యోహాన్,కోశాధికారి మర్సకట్ల సంజీవరావు, సభ్యులు బుద్ధ భూపాల్ సోమ శాంతయ్య తోటమాల రవి గుజ్జు ఆనందరావు తెలగపల్లి వీరయ్య కోటపర్తి సతీష్ దీరిపురపు సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నాయకులు పిల్లి రాహుల్ మాజీ సర్పంచ్ కొప్పుల పెద్దకాంతయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాల ప్రజలకు, రోగులకు విశ్వాసం కల్పించాలి

**వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి :**



తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉన్న వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిని బుధవారం కలెక్టర్ పి వి గౌతమ్ ఆకస్మిక తనిఖీ చేశారు వైద్యశాలలోని అన్ని గదులను ఆయన పరిశీలించారు. ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షలు, ఆయుష్ సెంటర్లో అందిస్తున్న సేవలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ వైద్యశాలపై ప్రజలకు రోగులకు విశ్వాసం కలిగించే విధంగా ఉండాలని ప్రసవాల సంఖ్య పెంచాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు.

# గ్లోబల్ రెయిన్ పాఠశాలలో ఘనంగా సైన్స్ సంబరాలు




**కూసుమంచి పిబ్రవరి28 ప్రజాజ్యోతి**
కూసుమంచి మండల కేంద్రంలో గల స్థానిక గ్లోబల్ రెయిన్ పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఏర్షద్ అహ్మద్ సైన్సు ఉపాధ్యాయుల సమక్షంలో సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ భావి భారత పౌరులైన నేటి విద్యార్థులందరూ భవిష్యత్ తరంలో సైన్స్ ఉనికిని పునికి పుచ్చుకొని గొప్ప శాస్త్రవేత్తలుగా మునుముందు ఎన్నో ఆవిష్కరణలకు మీరు ఇప్పటినుండే బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు . ఆలోచన నీ ఆయుధమైతే మనసు మాత్రమే గెలుసుకోగలం . కానీ పుస్తకం నీ ఆయుధమైతే ఈ ప్రపంచాన్ని గెలవగలమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ఇంతీయాజ్ అహ్మద్ , పాఠశాల ఇంచార్జ్ జాహ్నవి ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ శ్రీ పాపారావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 28 – ఏన్కూర్ : మండలం లోని రెండు ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. గురుకుల విద్యాలయంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 228 మంది విద్యార్థులకు గాను 222 మంది విద్యార్థులు హాజరయ్యారు. జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో జనరల్ 121 మందికి, 117 మంది, ఒకేషనల్ 93 మందికి గాను 87 మంది పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షా కేంద్రాల సి.ఎస్ లుగా సుందరం, శ్రీనివాస్ రెడ్డి, డి.ఓలుగా కే శ్రీనివాసరావు, శ్రీహరి వ్యవహరించారు.

## మాలోత్ కైలా కుటుంబాన్ని అండగా ఉంటాం అన్న బిజెపి నాయకులు



కొణిజర్ల ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి : కొణిజర్ల మండలం రామ నర్సనగర్ గ్రామానికి చెందిన మాలోత్ కైలా ఇటీవల అనారోగ్య కారణాలవల్ల మరణించారు. ఈ మేరకు మాలోత్ కైలా కుటుంబాన్ని బిజెపి మండల అధ్యక్షులు తుప్పతి మల్లికార్జున్ మరియు బిజెపి జిల్లా కార్యదర్శి బండారు నరేష్ అడ్వకేట్ పరామర్శించి . బిజెపి పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాలోత్ కైలా కుటుంబానికి 50కేజీల బియ్యం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రమనరసయ్య నగర్ బూత్ అధ్యక్షుడు గుగులోత్ కుమార్, జోగు వీరభద్రం , గుగులోత్ అశోక్, సూర్యచంద్, ఆంగోత్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చెయ్యాలి

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**




**చింతకాని,ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి :** మార్చి 4న ఖమ్మంలో జరిగే సిపిఐ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం సాయి జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు బుధవారం చింతకాని సిపిఐ మండల పార్టీ కార్యాలయంలో రాసాల మోహన్ రావు అధ్యక్షతన జరిగిన చింతకాని మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 4న ఖమ్మం ఎంబి గార్డెన్స్ లో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అనుసరించే రాజకీయ విధానం పై పార్టీ నిర్ణయం తీసుకునేది ఈ సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండల పార్టీ కౌన్సిల్ సభ్యులు. గ్రామ కార్యదర్శులు ప్రజా సంఘాలు ప్రతినిధులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి. శ్రీనివాస రెడ్డి

**- అనంతరం బాధితుల నుంచి వినతుల స్వీకరణ - వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశం**





**కూసుమంచి ఫిబ్రవరి28 ప్రజాజ్యోతి** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలం చెందిన కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు బుధవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి పథకం కింద 19 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116ల చొప్పున చెక్కులను అందజేసినట్లు అన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ చేపట్టి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం తీర్థాల, కూసుమంచి శివాలయం జాతరకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఇఇ కె. శ్యామప్రసాద్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ సులోచన, ఎడి ఫిషరీస్ ఆంజనేయ స్వామి, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, వ్యవసాయ శాఖ అధికారులు, నాలుగు మండలాల ఎంపీడీవోలు, తాసిల్దార్లు, విద్యుత్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు యువకులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఫిజియోథెరపీ వైద్య శిబిరం



**చింతకాని,ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల దివ్యాంగబాల బాలికలభవిత కేంద్రంలో చిన్నారుల ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం బుధవారం విజయవంతమైంది చింతకానిమండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల (0–18) 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన శారీరక దివ్యాంగ చిన్నారులకు, పుట్టుకతో శరీర వైకల్యం గల చిన్నారులకు, పాక్షిక పక్షవాత సమస్య వలన కూర్చోవడంలోను, నడవడంలోనూ నిలబడడంలోనూ, శరీరంలోని కండరాల మధ్య సరియైన సమన్వయ లేకపోవడం వల్ల, తన పనులు తాను చేసుకోవడంలో ఇబ్బంది పడే చిన్నారులకు, మండల విద్యా శాఖ అధికారి మోదుగు శాంసన్ పర్యవేక్షణలో ఉచితంగా, తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ వారి సహాయ సహకారంతో లచ్చ గూడెం గ్రామంలోని హై స్కూల్ ప్రాంగణం లోని భవిత కేంద్రంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల బాల బాలికలు వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యురాలు డాక్టర్ జీ .వసంత, మండల దివ్యాంగ చిన్నారుల సమన్వయకర్తలు, కవికొండల శ్రీనివాస్ కృష్ణారావు, ఐ ఈ ఆర్ పి, భూక్యాదస్లి , కేర్ గివర్, ఏ, లలిత కుమారి, అంగన్వాడి ఆయా లచ్చమ్మ పాల్గొన్నారు, చిన్నారి దివ్యాంగ బాల బాలికలకు ప్రభుత్వం ద్వారా లభించే అన్ని పథకాల గురించి మరింత సమాచారం కొరకు ఈ క్రింది వారిని సంప్రదించవలసినదిగా వారు కోరారు

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలకు సొంత భవనం నిర్మించాలి

**- తిరుమలాయపాలెం గురుకుల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి వినతి**

**- సానుకులంగా స్పందించిన మంత్రి పొంగులేటి**



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ పప్పుల. వేణుగోపాల్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి తిరుమలాయపాలెం సాంఘిక సంక్షేమ పాఠశాల 2018 సంవత్సరం నుండి ఈనాటి వరకు పుట్టకోటలోని బొమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రభుత్వం నెలకు 3,30,000 రూపాయలు అద్దె చెల్లిస్తూ నడుపబడుతున్నదని, పాఠశాలలో 598 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, ఈ అద్దె భవనంలో కనీస సౌకర్యాలు లేక సంవత్సరాల తరబడి సరియైన తరగతి గదులు, వసతి సౌకర్యం, అలాగే మూత్రశాలలు, వంట చేయుటకు గదులు కూడ సరిగా లేకపోవడం వల్ల మా పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారని, తమరు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యను పరిష్కరించాలని, తిరుమలాయపాలెం మండల కేంద్రం లో ఈ పాఠశాలకు ఏడు ఎకరాల స్థలం ప్రభుత్వం కేటాయించినదని, ఆ స్థలంలో తమరు శాశ్వత సొంత భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయమై మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందిస్తూ...తొందరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి కొప్పుల అశోక్, పేరెంట్స్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్ము రవి, సభ్యులు నేతకాని రమేష్, దార సురేష్, తైదల వీరాస్వామి, తోకల రజని సుధాకర్, మోతుకూరి స్వప్న, జెల్ల రాణి, పప్పుల విజయ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి అభివృద్ధికి సైన్స్ దోహదం

### కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి



**కూసుమంచి పిబ్రవరి28 ప్రజా జ్యోతి**
మానవాళి అభివృద్ధికి సైన్స్ చాలా దోహద పడిందని కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి అన్నారు. బుధవారం పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల ప్రత్యేక అభిరుచి పెంపొందించుకున్నట్లయితే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. సైన్స్ అభివృద్ధి చెందడం వల్ల మానవ జీవితంలో అనేక మార్పులు వచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్ పోను ప్రారంభించారు. విద్యార్థులు చేసిన సైన్స్ నమూనాలు ఆకట్టుక న్నాయి. విద్యార్థులు శాస్త్రవేత్తల రూపాల మాస్కులతో అలరించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు అప్పారావు మ్యాజిక్ షో అలరించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐఎం ఎల్ ప్రజాపంథా మహాసభలను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ



**కూసుమంచి పిబ్రవరి28 ప్రజాజ్యోతి**
హిందూత్వ శక్తులను ఎదుర్కోవాలంటే ఒక అఖిల భారత ఐక్య పార్టీ అవసరం ఎంతైనా ఉందని, దీనిలో మూడు కమ్యూనిస్టు విప్లవ సంస్థల ఐక్య మహాసభ ఒక ముందడుగు అని, భవిష్యత్తులో మరింత బలపడి ఒక శక్తివంతమైన ఎక్కువ కంపాటిగా ఆర్భవిస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు ఆర్ శివలింగం అన్నారు. 2024మార్చి 3,4,5ఖమ్మంలో జరిగే సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా )ఆలిండియా యూనిటీ మహాసభలను, 3న బహిరంగసభ, ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ, కూసుమంచి మండలం జక్కేపల్లి లో బుధవారం పోస్టరావిష్కరణ చేశారు . ఈ సందర్భంగాఆర్ శివలింగం ప్రసంగిస్తూ, నిజమైన ఒక కార్మిక వర్గ పార్టీని నిర్మించడానికి అన్ని కమ్యూనిస్టు శక్తులు ఐక్యమయ్యే దిశగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా పోరా డటానికి దేశవ్యాప్తంగా ఒక శక్తివంతమైన సైద్ధాంతిక,రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించాలన్నారు. ఇండియా మార్క్ నాజీ శక్తుల్ని తుత్తునియలు చేయడానికి ముందుకు రావాలని పాసిస్ట్ వ్యతిరేక వ్యతిరేక శక్తులకు, ప్రజలు ప్రజాస్వామ్యవాదులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ పార్టీలైతే బిజెపి ఆర్ఎస్ఎస్ సాంగ్ పరివారిని చేయడానికి పట్టుదలతో ఉన్నారో అటువంటి శక్తులను ఉద్యమాలను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఐక్యం చేస్తుందని ఆయన అన్నారు. ఈ పోరాటాలు నయాబజార్ వాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాలతో విడదీయరాన్ని సంబంధాన్ని కలిగి ఉంటాయని ఈ పోరాటాల విజయాలే ప్రజాస్వామ్యత స్వతంత్ర సంపన్నవంతమైన సోషలిస్టు ఇండియాకు మార్గం సగమం చేస్తాయని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొమ్ము రోశయ్య నిమ్మల జానయ్య అద్దంకి సత్యం రాయబారపు వీ రయ్య, రాయబారపు వెంకయ్య, రాయబారపు ప్రకాష్ రావు నిమ్మల సైదులు, లాజరు, గట్టిగుండ్ల యాకోబు, పులిపాటి నవీన్ పులిపాటి సీతారాములు, చెరుకుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవ



**కొణిజర్ల ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతి లో 38 వ జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు సందర్భంగా డాక్టర్ సివి రామన్ చిత్రపటానికి పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు ఎండి ఇస్మాయిల్ పూల మాల వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ సైన్సును అందరు అలవర్చుకోవాలని నిత్యజీవితంలో సాంకేతికంగా మనం అభివృద్ధిలోకి వెళ్లాలని తెలియజేశారు .ఉపాధ్యాయులు విద్యార్థులతో అనేక సైన్స్ ప్రయోగాలు చేసి వివరణ ఇచ్చారు . రాకెట్ ప్రయోగం సోలార్ తో బోటు ప్రయాణం, హైడ్రాలిక్ ద్వారా క్రేన్ ,ఎలక్ట్రానిక్ ద్వారా కదలికలు హైడ్రోజన్ ఆక్సిజన్ ప్రయోగాలు మొదలగునవి విద్యార్థులతో ప్రదర్శనలు చేశారు. అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ రంజాన్ యన్ శ్రీనివాసరావు ఎస్ అంజనాదేవి వి శైలజ ,శ్రీధర్ బాబు,పూర్ణచంద్రరావు ,సాంబ చారి షేక్ మైభు పాల్గొన్నారు.

## క్రమ శిక్షణ తో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి : ఎస్సై మధు బాబు

### విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేసిన భాగం సేవా ఫౌండేషన్

**బోనకల్, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి:**



భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని ఎస్సై మధు బాబు పంపిణీ చేశారు. నిర్వాహకులు ఎన్ఆర్ఐ భాగం రాకేష్ ఫౌండేషన్ తరుపున విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ప్రకటించారు. మండలంలోని ఆరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్లు, పెన్నులు స్కేల్స్ పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ విద్యార్థులకు వీటిని అందజేశారు. పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని ప్రకటించారు. బోనకల్ చిరునోముల బ్రాహ్మణపల్లి కలకోట ఆళ్లపాడు మోటమర్రి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఈ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచనలు చేశారు. సేవ సేవా ఫౌండేషన్ సభ్యులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగం పాపారావు రాజేంద్రప్రసాద్ భాగం నాగేశ్వరరావు గండమాల రాయప్ప పారా వెంకట మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే




**కల్లూరు ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** కుట్టు మిషన్ కనిపెట్టిన విలియమ్స్ హౌ జన్మదినం సందర్భంగా బైర్ల కాంతారావు,మర్రేల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టైలర్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం కల్లూరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి,ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సామూహిక వనభోజనాలు ఏర్పాటు చేసుకుని అక్కడే నూతన కమిటీని ఏర్పాటు చేసుకొని నూతన అధ్యక్షుడిగా రామవరపు వెంకన్న,ప్రధాన కార్యదర్శిగా. షఫీవలీ, కోశాధికారిగా నాగిరెడ్డి ఉపాధ్యక్షులుగా కోట సరోజ,యండి నాజ్ షరీఫ్,గౌరవ అధ్యక్షులుగా బైర్ల కాంతారావు. ముఖ్య సలహాదారులుగా మర్రేల శ్రీనివాసరావు. గట్ల మహేష్. జాయింట్ సెక్రెటరీ గా ఉస్సేన్. ఉబ్బన మోహన్,ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గట్ల వెంకటేశ్వరరావు. మేకల స్వామి దాస్. షాహీద్. వెంకటనారాయణ. కె.శ్రీను రహీం రాంబాబు నాగేశ్వరరావు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచలో అంబరానంటిన సైన్స్ సంబరాలు





**చింతకాని,ఫిబ్రవరి 28( ప్రజాజ్యోతి)** ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచలో జరిగినటువంటి సైన్స్ సంబరాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు చేసినటువంటి వివిధ రకాల ఎక్స్పరిమెంట్స్ అయినా హ్యూమన్ రెస్పిరేటరీ సిస్టం, ఫుడ్ న్యూట్రియన్స్, హ్యూమన్ హార్ట్, వాటర్ ప్యూరిఫికేషన్, గ్రాస్ కట్టర్ ,వాక్యూం క్లీనర్ ,ఎయిర్ ప్రెజర్ పంప్ ,ఎడిషన్ వర్క్ ,మోడల్ ఫస్ట్ ఎయిడ్ కిట్, మేకింగ్ ఆఫ్ మస్కిటో రిమూవింగ్,మైక్రోస్కోప్, సోలార్ సిస్టం, %ంవఅఎవ శీతీస్త్రుఅం% ,డే అండ్ నైట్ వర్కింగ్, నెర్వసిల్స్, ఫొటో సింథసిస్, ఇండియన్ కరెన్సీ ,హ్యూమన్ కిడ్నీ, వాటర్ యూజెస్ ,ఫెస్టివల్స్, బ్లడ్ గ్రూప్ ఇన్ టెస్ట్, చైల్డ్ బర్త్ .ఇంకా ఎన్నో ఆకృతులతో ఆకట్టుకోవటం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న అటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు..

## ఎరువుల నిల్వలను పరిశీలించిన జే.డి.ఏ

**ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 28 – ఏన్కూర్ :**
మండల పరిధిలోని తిమ్మారావుపేట, బురద రాఘవపురం, ఏన్కూర్ గ్రామాలలోని ఎరువుల దుకాణాలను బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల తనిఖీ చేశారు. దుకాణాలలోని ఎరువుల నిల్వలను పరిశీలించారు. నిల్వల విషయంలో కచ్చితంగా ఉండాలని తేడాలు రావద్దని డీలర్లకు సూచించారు. అనంతరం వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతుబంధు, రైతు భీమాలలో పెండింగ్ సమస్యలను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ నరసింహారావు ఏ.ఈ.ఓ లు పాల్గొన్నారు.



# ఘనంగా అమరజీవి డాక్టర్ బోడేపూడి శ్రీకాంత్ జయంతి

- డాక్టర్ బోడేపూడి శ్రీకాంత్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం
- ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- భారీగా హాజరైన నగర ప్రముఖ డాక్టర్లు, నగర ప్రముఖులు, యువకులు




ఖమ్మం ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి.

అందరికీ సుపరిచితుడు, పేద ప్రజల డాక్టర్ గా పేరొందిన చిన్న పిల్లల వైద్యులు అమరజీవి బోడెపూడి శ్రీకాంత్ 55వ జయంతి వేడుకల సందర్భంగా నగరంలోని బాలాజీ నగర్ నిఖిల్ హాస్పిటల్ వద్ద భారీ వైద్య శిబిరాన్ని కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో వాళ్ళు మాట్లాడుతూ బోడెపుడి శ్రీకాంత్ ప్రజా వైద్యుడిగా అనేక సేవలు జిల్లాలో ప్రజలతో పాటు జిల్లా పరిసర ప్రాంత ప్రజానికానికి చాలా దగ్గర వాడని వారన్నారు. వారు అనారోగ్య కారణం చేత మనందరికీ దూరమైనప్పటికీ ఇంకా మన మధ్య ఉన్నట్టుగా ఉందని వారు పేర్కొన్నారు. వారు యావత్ కుటుంబం మొదటి నుంచి పేదల కోసం ఈ పని చేసిందని వారు కొనియాడారు. కుటుంబ సభ్యులతో కలిసి బోడపూడి శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తల సేమియా బాధిత పిల్లల కోసం 121 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బోడెపుడి శ్రీకాంత్ సతీమణి మాధురి, కుమారుడు శశాంక్, కుమార్తె వినీల మరియు ప్రముఖ వైద్యులు సి. భారవి, యాలమాచలి రవీంద్ర నాథ్, కురపాటి ప్రదీప్, అసాధారణ, సుమంత్, సురేష్ బాబు, పరుచూరి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కమర్త మురళి, సాద రమేష్ రెడ్డి, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్,బండి రమేష్, ఎస్. నవీన్ రెడ్డి, జబ్బార్, తిరుపతి రావు, శశాంక్ మిత్రులు యల్లంపల్లి సందీప్, తమ్మినేని సంఘ మిత్ర, తమ్మినేని శివ, సాకేత్, యువజన, విద్యార్థి సంఘ నాయకులు బషీరుద్దిన్, చింతల రమేష్, ప్రవీణ్ఞదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**- రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**పాలేరు,ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి :** నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి పాలేరు నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురం గ్రామంలో రూ. 5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన, తిరుమలాయపాలెం మండల కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథక 30 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కూసుమంచి మండలానికి సంబంధించి 19 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసి, ప్రజల నుండి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామంలో రూ. 2.65 కోట్లతో నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 87 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఖమ్మం నగరపాలక సంస్థ 59వ డివిజన్ దానవాయిగూడెం లో రూ. 3 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్, సైడ్ డ్రెయిన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జీవో 58 ద్వారా క్రమబద్ధీకరణ అయిన గృహాలకు ఇంటి నెంబర్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. డార్మెటరీ లోనే తరగతులు, అందులోనే వసతి పొందుతున్న గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు తరగతి గదులు అన్ని వసతులతో భవనాన్ని 9 నెలల్లో పూర్తి చేసి, అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ఇచ్చిన ప్రతి మాటను అమలు చేస్తుందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలు లో భాగంగా, ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే 2 గ్యారంటీలు అమలు చేశామన్నారు. రాష్ట్రం లోని ఆడబిడ్డలందరికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. 78 రోజుల్లోనే 17 వేల కోట్ల ఆడబిడ్డలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. పేదవారు వైద్యానికి ఇబ్బందులు పడవద్దని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో రూ. 10 లక్షల ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. బుధవారం నుండి మరో రెండు గ్యారంటీల అమలు చేస్తున్నామన్నారు. రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందించనున్నట్లు ఆయన తెలిపారు. 200 యూనిట్ల వరకు పేదవారందరికి ఉచిత విద్యుత్ అందించనున్నట్లు మంత్రి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ప్రజాపాలన ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అధికారులను ప్రజల వద్దకు పంపి 1.05 కోట్ల దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుల ద్వారా ప్రజలు కోరుకునే సౌకర్యాలు అందజేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సమయంలో దరఖాస్తు చేయని వారు ఎటువంటి ఆందోళన చెందవద్దని, ఇప్పుడు దరఖాస్తు చేయవచ్చని ఆయన తెలిపారు. ధరణి తో సామాన్య ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు. 5.80 లక్షల దరఖాస్తులు పరిష్కరించలేక తిరస్కరించారని ఆయన అన్నారు. 2.45 లక్షల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, పెండింగ్ దరఖాస్తులు రాబోయే 10-15 రోజుల్లో పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ఆడబిడ్డలకు రూ. 2500 ల భరోసా అందిస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డులు అతిత్వరలో అర్హులకు అందజేస్తామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని గడపకు చేర్చే బాధ్యత ప్రభుత్వానిదని మంత్రి తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ను అన్ని విధాల సౌకర్యాలతో అభివృద్ధి పరుస్తామన్నారు. ఖమ్మం పట్టణానికి 5 కి.మీ. దూరంలో వెంకటగిరిలో మంచి స్టేడియం రూపుదిద్దుకోనున్నట్లు తెలిపారు. ం

ఇట్టి స్టేడియం వద్దనే భవిష్యత్ లో స్పోర్ట్స్ హాస్టల్, శాశ్వత సదుపాయాలతో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. యువకుల్లో దాగివున్న ప్రతిభను గుర్తించి, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజనీర్ ఎం. శంకర్, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సంక్షేమ సంఘం ఖమ్మం టౌన్ కన్వీనర్ గా చింతల వెంకన్న నియామకం

ఖమ్మం ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి.

ఖమ్మం జిల్లా కార్యాలయంలో కార్యవర్గ సమావేశంలో వడ్డెర సంక్షేమ సంఘం ఖమ్మం టౌన్ కన్వీనర్ గా చింతల వెంకన్న ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బత్తుల వీరబాబు , గౌరవ అధ్యక్షులు రాయల సీతయ్య , ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేశ్వర్లు , కార్యదర్శి పల్లపు వెంకన్న నియామక పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు దేరంగుల బ్రహ్మం మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిధిలో విస్తృతంగా పర్యటించి వడ్డెర/వడ్డీలు/వడ్డె/ వడ్డి/వడియ/వడియ రాజుల కులాలను రాజ్యాధికార దిశగా చైతన్య పరుస్తూ మరియు వడ్డెరల అభివృద్ధికొరకు పాటుబడుతూ వారికి అండగా ఉంటారని ఆశిస్తూ చింతల వెంకన్న ను ఖమ్మం టౌన్ కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు . వడ్డెరకులకు చట్ట సభల్లో 20% రిజర్వేషన్లు సాధించేందుకు జాతిని జాగృత పరచాల్సిందిగా అలాగే వడ్డె ఓబన్న , జ్యోతిరావు పూలే , పెరియార్ , అంబేద్కర్ గార్ల భావజాల వ్యాప్తి కొరకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో సెక్రటరీ పి. వెంకన్న , ఉపాధ్యక్షులు ధర్మేందర్ , వల్లెపు సోమరాజు , వేముల వెంకటేష్ , బత్తుల నాగేశ్వరరావు , పిట్ల కృష్ణమూర్తి , తమ్మిశెట్టి వెంకటనారాయణ , బత్తుల తిరుమలరావు , తమ్మిశెట్టి పరశురాం , పల్లపు రాము , దేరంగుల రామారావు , చల్లా హనుమంతు , వల్లెపు ఉపేందర్ , సంపంగి రాజు , గండికోట పరశురాం , బండారి సురేష్



, కుంచపు శ్రీను , బత్తుల రాజు , దండుగుల గణేష్ , దండుగుల శ్రీను , వేముల ఉపేందర్ , కుంచపు వెంకటేశ్వర్లు , చల్లా రవి , బొంత నాగరాజు, విడగొట్టి వెంకటేశ్వర్లు , కుండవు కుమార్ , పల్లపు యాదయ్య, సంపంగి మల్లయ్య , బత్తుల వెంకన్న , కొండలు, బత్తుల శ్రీను, రాయల వెంకటేశ్వర్లు , గుంజ వీరబాబు, వేముల దుర్గారావు, చల్లా రాముడు, వేముల వెంకట ప్రసాద్, చింతల వెంకన్న, వేముల ఉపేందర్, చల్లా రామారావు , నర్రా సీతారాములు, ఓర్పు నాగేశ్వరరావు, ఓర్పు శ్రీను, సంపత్కుమార్, గోగుల రాజు , చల్లా రామకృష్ణ , చల్లా సాయి క్రిష్ణ , బండారు వెంకన్న , బండారు నగేష్ , చల్లా సతీష్ , వేముల కోటేశ్వరరావు, సంపంగి వెంకటాచలం , సిహెచ్ నాగేశ్వరరావు, జి. శివ, ఆర్. రవిందర్, బి. రాములు, బి. నాగేశ్వరరావు, నర్సింహారావు , రాయల రామకోటయ్య, డి. రాములు , జి. లక్ష్మణ్, గొడ్డెండ్ల రంగయ్య, రాయల వెంకటేశ్వర్లు, రాయల నరేష్, శివరాత్రి మల్లయ్య, గోగుల జమలయ్య తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.